వాసై కాంతికత్వమితి" అని మమ్మటాచార్యులు పూర్తి చేసినారు. కావున పై దానిలో ఒకటున్నను తక్కినవి ఆస్వాదవేగమున ఆక్షేప లభ్యములై రససిద్ధికి దోహదము అగుచున్నవి.

కావ్యప్రకాశః, 4 ఉల్లాసః, 28 కారికావృత్తిః.

"యత్రక్వచిత్ ఏకస్మాదేవ అసాధారణాత్ రసోద్బోధః తత్ర ఇతరద్ద్వయ మాక్షేప్యమ్". అని రస గంగాధరము. కావున ఇందొక్కొక్క పాటయు ఒక్కొక్క శృంగారరస ప్రవాహము. ఈ కీర్తనల సముదాయమంతయు శృంగారరసక్షీరసాగరము. ఈ సాగరమున రత్నములు వెదకువారి వెలితే గాని రత్నములకు వెలితిలేదు.

౮. వింతలు విశేషములు :—

ఈ అన్నమయ్య వాఙ్మయమునందు అపురూపమైన భావచిత్రణముతో పాటు ప్రహేళికాకల్పనముగూడ అక్కడక్కడ కన్పడు చున్నది. ఆ కల్పనమునందుగూడ ఈతడు సాటిలేనివాడే. (1) ఈ సంపుటము 155 వ పాట 'దిక్కులేకపోయె నిక్కేదినదినము'. ఇది చిక్కైన ప్రహేళిక గావున దీని భావము స్పష్టమగుటలేదు. (2) ఈ సంపుటము 216 వ పాట 'ఎండలు రేయెండలుగా నిరువంక జూచు వాడు' ప్రథమచరణములోని ఒకటవ పాదమునకు శ్వేతద్వీపమున నివాసమేర్పరచుకొన్న వాడు అని, రెండవపాదములోని 'పాలలోని పావడు'=వెన్న అని అర్థముచేసికొనవలెను, మూడు, నాల్గుపాదములు సుగ్రహములే. అదేపాట రెండవ చరణం ఒకటవపాదము 'ఆలపోతు వానితోడ నంటిన మేటివాడు'=వృషభాసురుని సంహరించినవాడు గాని, శివునికి అర్ధాంగమైన వాడుగాని కావచ్చును. తక్కినది సులభము. (3) ఈ సంపుటము 285 వ పాట మూడవచరణం ఒకటి రెండుపాదాలు "కొండవింటివాని గుత్తగొనినయట్టి కొండుక పాయపుఁ గూఁతురు తండ్రి"=గంగకు తండ్రియని యర్థము.

ఆహిరి

దంటమాటలనె నన్నుఁ దాఁకనాడేవు వోరి || పల్లవి ||
జంటితెనె తిప్పులెల్లఁ జారలాడేవా

అత్తయింటికోడలం నన్నమ్మమీఁద నేరా నీ—
త్తొత్తుఁ దిట్టినట్టె తిట్ట దొరకొంటివి
మెత్తనైతే దిగఁబడి మేరమీరి యింతలోనే || దంట ||
ఒత్తుక వచ్చేవు చక్కనుండ నేరవా

సంతపు మగఁడు గల పడఁతి నన్ను నేరా నీవు
కొంతైనా వెఱపులేక గోరనంటేవు
ఇంతలోనే వేలువెట్టి యిమ్మగైకొని వలపు || దంట ||
దొంతులు వేరిచేవు విడుకనియ్యవా

ఊరివారి యింతి నన్ను వుద్దండపుఁదుటారాలఁ
బేరుకుచ్చి పొలయుచుఁ బిసాళించేవు
గారవించి తిరువేంకటరాయ నీవు నన్ను || దంట || 3
యేరా నాగుట్టంతయు బయిట[1] వేసేవా

ఆహిరి

సంగతెఱుగవు చీ జాణనందువు || పల్లవి ||
మంగలాన జాజులు వేమారు వేఁచేవు

అంగన వొకతె నీకు అకు మడ(చి)చియ్యఁగా
బంగారుతూఁగు మంచముపై నీవుండి
వుంగరాల వేళ్ళతో సువిదమొలనూళ్ళ || సంగ ||
చెంగటఁ జాచిన ఆచేత నన్నంటేవు

1. వి. రే. ఆ. గుట్టంతయు బయలు వేసేవా.

పడఁతి వాకిటె నీకు పాదములొత్తఁగను
బడలి కప్పురశయ్యపై నీవుండి
కడుఁ దమకమున నెక్కడో మోవఁ జాఁచిన-
పడిగపుఁ బాదాలు నాపైఁ బారఁజాఁచేవు ॥సంగ॥

ఇచ్చల వాకిటె గుబ్బలెదురు చూపఁగను[1]
పచ్చలు దాచిన మేడపై నీవుండి
వెచ్చని మేనితోఁ గూడి వేంకటేఁశుడ నీ-
వెచ్చవుఁ గాఁగిట నన్ను వేసాలఁ బెట్టేవు. ॥సంగ॥ 4

కాంబోది

రాకుంటే మానఁగాక [2]రంతులేఁటికే
వేఁకపు గుబ్బలాండ్ల విటుఁడాఁతఁడు ॥పల్లవి॥

అంపిన కప్పురమొల్లనంటేఁ దానమఁ గాక
వంపుమోముతోడ నీకు వాదనేఁటికే
చెంపల లప్పలు విండఁ జెరిగిన కప్పురపు-
గంపకొప్పుల పతుల ఘనుఁడాతఁడు ॥రాకుం॥

ఒద్దికగాకక్కడనే వుంటేఁ దానుండుఁ గాక
ముద్దుమోము వంచి నీకు మొక్కనేఁటికే
చద్దికి వేఁదికి మంచిచక్కనినతుల మోవి
వొద్దువొద్దుకారగించే భోగి[3] యాతఁడు ॥రాకుం॥

అబ్బురపు వేంకటేశుఁడై తేఁ దానవుఁ గాక
గబ్బి చూపులెల్లా నీకై(పైఁ*) గప్పనేఁటికే
జొబ్బిలేటి జవ్వాదిసోవల పన్నీట నన్ను
గుబ్బలంటి సరసానఁ గూడెనాతఁడు.[4] ॥రాకుం॥ 5

1. వి. రే. ఒ.ఇ. చూపఁగను. 2. వి. రే. ఇ. మానఁగాని 3. వి. రే. భోం. భోగాతఁడు. 4. వి. రే. ఇ. గూడినాఁడతడు.

చెఁగుచు గుంపెనలు సేయకురా నీ-
సిలుగు మాటల నిన్నుఁ జిక్కింతునోరి
చలివలపులు మాపైఁ జల్లకురా యీ-
కులుకు గోళ్ల నిన్ను గుంపింతు-నోరి ॥ ఇంత ॥

జంకెనచూపులఁ బగ చాటకురా నే-
నింక నిన్నుఁ బోవియ్య నెంతైన నోరి
లంకెల నీ పొందులు దలఁచకురా తిరు-
వెంకటేశ నానేరుపు [2]వెచ్చింతునోరి. ॥ ఇంత ॥ 10

## సామంతం

ఇచ్చకాలు నాకు నీకు నిఁక నేలరా నీ-
యచ్చపుఁ గోఁక[3] నాతో నావతిరా వోరి ॥ పల్లవి ॥

అమ్మితి నామేను నీకు నప్పుడె వోరి చూపుఁ-
జిమ్ముల నేఁచకేమైనాఁ జిత్తగించరా
అమ్మకచెల్ల నే నీకు వద్దమా వోరి యింపు
గుమ్మరింపుచు నాగుట్టు కొల్లగొంటివోరి. ॥ ఇచ్చ ॥

జట్టి గొంటి యిదె నన్నుఁ జాలదా వోరి యీ-
చిట్టంట్ల నీవేఁచక[4] చిత్తగించరా
ఎట్టైనా నే నీకింత యెచ్చరా వోరి నీ-
పట్టిన చలమే చెల్లె బాపురా వోరి ॥ ఇచ్చ ॥

---

1 దీనిలో పీఠంబమిట్లున్నది: 'చెఁరేగి నీ చేఁత లెల్లఁ జెప్పకురా యీ, పొంయలు కల నిన్నుఁ బొక్కింతునోరి: చలివలపులు మాపైఁ జల్లకురా. చిలుకు మాటల నిన్నుఁ జిక్కింతునోరి'. 2. నా నేర్పు వెంచింతు. 3. వి. రే. ౪౪. గోపము. 4. నే వేఁచక.

వేసాల వేంకటగిరివిభుఁడా నేఁడోరి నీ-
వేసిన మన్ననలిట్టె చిత్తగించరా
వాసన కస్తూరిమేని వన్నెకాఁడ నీ-
యాసల మేకులే దక్కె-నద్దిరా వోరి. ॥ ఇద్దు ॥ 11

3-వ రేకు. శ్రీరాగం

మగువ పూర్ణంపైన మమఁగా చలిగాలి
విగుడుఁగా జగమెల్ల విందఁ దనరూపు ॥ పల్లవి ॥

అతివవదనము వాఁడ నలరి చందురుఁడైన
బ్రతుకుఁగా నాకకాంత బయలు మెరసి
సతి మొలఁగు రాయ విరసపుఁ దికాపళ్లైన
తతిఁ జెలఁగుఁగా నేఁడు తమకెదుట లేక ॥ మగు ॥

తెలివ వేనలి చెదర తేఁటి మొత్తములైన
మెఱయుఁగా నాకకాంత మేలుగలిగి
ఒఱగి యలసతతోడ నువిద కనుమోడ్పుగా[1]
నెఱిఁ గలువలలరుఁగా నేఁటిమాపైన ॥ మగు ॥

తరుణి దేహము నాఁటి దర్పకుని శరమైన
పరిమళము విందుగా బహువిధమున
[2]కరిగమననిపుడు వేంకటవిభుఁడు కౌఁగిటను
కరుణించ లతలైనఁ గాంచుఁగా తెలివి. ॥ మగు ॥ 1

సామంతం

ఎట్టు వోరిచెనో కాని యింత దనపు- అప్పు-
డట్టు విట్టుఁ దల్లడించె నతఁడంతలోననే ॥ పల్లవి

1. పె. రే. ౧. మోడ్పుఁగా. 2. ఇది వి. రే. ౧౦౧ లోని పాఠము, అన్వి
పా. రే. లోని పాఠము 'గరిమ వన్నిపుడు' అనన్వితము.

దప్పి దేరంగ నైఁదపుఁగుసుమములను వడలఁ
బప్పులనుఁ బన్నీటి పానకములు
అప్పుఁడగు కెలవాడి అదె కనకరాయఁడై
కప్పురము చల్లి (ల్లీ*)చక్కని సతులపైని. ॥ రాఁగ ॥[1] 14

## భైరవి

సి(చి*)న్న వాఁడవని నమ్మ నెల్లదు విన్ను
సిన్నైన యాటదెల్ల సిక్కనీరై పోయను ॥ పల్లవి ॥

అపుర బాలకినువరాయఁడ నీవు సంటిపాలు
సపుఁటంటా నెత్తురెల్ల సప్పరించఁగా
కవకవ నవ్వి నవ్వి కన్నులు దేలగిలఁగ
నవరన్ని (ని*)యాటదెల్ల నప్పుసారై పోయను ॥ సిన్న ॥

రారా గోపాలకినునరాయ నీవదె[2] గొల్ల —
వారి మగువల పూవు (పు*)వల్లె వేయఁగా
పూరఁబోయె రేపల్లె సొక్కని యా గుబ్బెతల —
పేరలంతల కన్నుల[3] సిన్ని పిన్ని సిగ్గులు ॥ సిన్న ॥

కిన్నెర వెంకటగిరి కినునరాయఁడ నీవు
వన్నెలుగ వీది వీది వాయించఁగా
మిన్నుదాఁకి లోకానకు మేఁటియైన లకిమమ్మ[4]
విన్న నేరి సరుగన విలుసుండే సొక్కను ॥ సిన్న ॥ 15

---

1. ఈ రేకులో ఈ సంకీర్తనాన పాఠమున కొన్ని ముఖ్య భేదములున్నవి.

'రాఁగదవె సూతమ్మ రసికుఁడతఁడు, అ కౌఁగిటి .. వేసి లాని .. పుదుటఁ గుబ్బ మలతోడ నొదిగి నొదిగి...వడివార్చి నేతికడువల గుబ్బెతలు వేరి...నాటలాడి యాడి... నడుమనన్న...నడుపు రెప్పం...తొరికి చెవకేఁదివాదార...కుడుములునువడవప్పులు... అప్పు (రెండక్షరములు చెక్కక చోటు వదలినారు) కెలవాడి వదెకనక...కప్పురము గురిసె వేంకటరాయఁడు' వేంకటేశ్వరముద్ర అందలి కడపటిచరణమున లేమి, ఇందుండుట, విశేషము.

2. పా. రే. నీవాడె 3. ని. రే. లా. లంతలు కన్నులు. 4. ని. రే. లా. లగిమమ్మ (పా.రే;ని. రే.లలో అవ్యవస్థితముగా నున్న రూపములను కలిపి సంస్కరించి వ్యావహారికభాషకు సమీపముగా ఈ పదము తీర్చఁబడినది.)

### పాడి

దేవరచిత్తం దివ్యనిధి
  దేవనిర్మిత నిధీ యవధానం ॥ పల్లవి ॥

అతివలు నాట్యంబాడెదమని వు-
  న్నతి మెఱయుచు నున్నారిదివో
  ప్రతినలతో రంభయు మేనకయును
  ధృతి కరుణాంబుధి దీయవధానం ॥ దేవర ॥

గానవిద్య తమకంబున వినుమని
  కానుకలిదె సురకాంతలవి
  కానుపించుకో గంధర్వపతులను
  దీనుత పంపు మదీ యవధానం ॥ దేవర ॥

పరియంకంబునఁ బవళించెదవో
  సిరుల విభవములఁ జెలఁగెదవో
  తిరువేంకటగిరి దేవ యన్నిటా
  తిరమందితి విటు దీయవధానం. ॥ దేవర ॥ 19

### శంకరాభరణం [1]

ఇంతే విన్నపమింతేలా నీ-
  వంతము చేకొంటి పాలించు ॥ పల్లవి ॥

అలయు సొలయునతివ లోలోనే
  చెలిపై నారగు చెక్కు (గుఁజెక్కు?) నొక్కు-
  పులకించు నించు వొ (చుఁబొ?) లఁతి చెమట
  చిలికించు గోరఁజిత్తగించు ॥ ఇంతే ॥

1. వి. రే. కా. కన్నడగౌళ.

పంచల వాఁడమ్ములివె పట్టవయ్య కానికె
పొంచి తొంగలిగరుల పొది[1] నున్నవి
కొంచెపు వెన్నెలలివె కోవయ్య కానికె
మంచిమొల్ల[2] మొగుడల మాఁటునాఁ బాయువివి[3] ॥ లేఁత ॥

[4]ఇప్పుడె వేంకటేశ నీకెక్కఁగా నాకానికె
చిప్పిలఁబన్నీటివిందుఁజెలమైనది
దప్పిదేరేమాటలతో దక్కఁగా నాకానికె
కొప్పునెరుల విరులకుమ్మరింతలైనది. ॥ లేఁత ॥ 35

## హిజ్జిజి

కటకటా యిట్లాయఁగా పనులు చెలిపలుకు
కిటుకుఁగీరములు మును కిందుపడి గెలిచె ॥ పల్లవి ॥

ఇంతి పై ఖచందురుఁడు నీకుముదబాంధవుఁడు
వింతచలమునఁ బోరిరిన్నాళ్ళును
కాంతుఁడవు నీవలుగఁగాఁ జెలికి[5] నీ విరహ—
సంతాపములు రేఁచి జలజారి[6] గెలిచె ॥ కట ॥

వనజాక్షిచూపులును పలరాజుతూపులును
యెనయకే జగడించె విన్నాళ్ళును
కివిసి నీపీయుతివకెలనఁ దిరుఁగఁగ విరుల—
ననలె కడువాంఛ్ఛ నలుగడల గెలిచె ॥ కట ॥

లతలు పూవులతావిలంచములు చెలిమేన
యితవుగా వడినొనఁగె విన్నాళ్ళును
సతిగెలిచె వేంకటేశ్వర నీ కరుణవిపుడు[7]
ధృతిఁబూని జవరాలు తిరుఁగఁ దా గెలిచె ॥ కట ॥ 36

---

1. తొంగలి రెప్పల పోది. 2. మల్లెమొగడల. 3. మాటున మీఁదైనది. 4. దప్పిదేరె మోవిపెదకెగా కానుక, చిప్పిలుపన్నీట విచ్చలమైనది. ఇప్పుడె శ్రీ వేంకటేశ నీకెక్కఁగా కానుక, కొప్పునెరిగురులిగురించి వింతలైనది. 5. సా.రే. బెరిగి నీ విరహ. 6. జలపోర గెలిచె. 7. సా.రే. శ్వరుకరుణ నీవిపుడు.

## ముఖారి

వెరతుమయ్య చూపు[1] వేఁటకాఁడ
తరితీపు సేసి మమ్మింతటనె యేఁచేవు ॥ పల్లవి ॥

ఉంటవింటఁ గప్పురాన మబ్బి వన్ను నేసేవు
యింటి వారెవ్వరుంటా యెఱఁగవు
కంటిమి నీ యతలింపు కరఁగి నేఁబైకొన్న
వెంట వెంటఁ దిరిగాడి వెతలఁ బెట్టేవు ॥ వెరతు ॥

[2]పేలరివై యేడనైనాఁ బేరుకొని పిలిచేవు
[3]యేలిన వారెవ్వరుంటా నెఱఁగవు
తాలిమి మీరఁగ నీ చిత్తములో మెలఁగఁగ
తాలూఁదవియ్యక యింత[4] కాఁకలఁ బెట్టేవు ॥ వెరతు ॥

కొప్పులోని విరుల చెక్కుల జారఁ జెనకేవు
[5]యెప్పుడైనా నెవ్వరుంటా నెఱఁగవు
కప్పుకుర[6] చెఱఁగు వేంకటరాయ చెమటలఁ
దొప్పఁదోఁగి యెవ్వతో పొందులకు నేఁగితివి[7] ॥ వెరతు ॥ 52

## మాళవశ్రీ[8]

దుప్పటెల్లా జవ్వాదినే తొప్పఁదోఁగె నీకడనే[9]
చొప్పదా యింతేసి నీకు వో వలపా ॥ పల్లవి ॥

ఉత్తలపు విరహాన నుడుకుచు వయసు మీఁ—
దెత్తినది సతి నీకు విందుకొరకా
వత్తువవి విచ్చేసి వనితల కుచముల
వొత్తగిలి వున్నాఁడ వోహో వలపా ॥ దుప్ప ॥

---

1. పా. రే. చోఁపు. 2. వి.రే. ౧౨౦. ఇది మొదటిచరణముగా 'ఉంటవింట' రెండవదిగా నున్నది. 3. వి. రే. ఏలినవారెవ్వరు నుంటా. 4. వి. రే. యెంతే. 5. ఎప్పుడు నీవెవ్వరుంటా. 6. పా.రే. కప్పుకు చె. 7. వి. రే. నేఁగేవు. 8. వి. రే. ౧౨౧. ఏకతాళి. 9. నిక్కడనే.

సౌరాష్ట్రం

ఊరులేని పొలిమేర పేరు పెంపు లేని బ్రతుకు
గారవంబు లేని ప్రియము కదియనేఁటికే ॥ పల్లవి ॥

ఉండరాని విరహవేదన వుండని సురతసుఖమేల
యెండలేని నాఁటి నీడ యేమిసేయనే
దండిగలుగు తమకమనెడి దండలేని తాలిమేల
రెండునొకటి గాని రచన ప్రియములేఁటికే ॥ ఊరు ॥

మెచ్చులేనిచోట మంచిమేలు గలిగినేమి వెలవు
మచ్చికలేనిచోట మంచిమాటలేఁటికే
పెచ్చుపెరుగలేనిచోట ప్రియముగలిగి యేమిఫలము
ఇచ్చలేనినాటి సొబగులేమి సేయనే ॥ ఊరు ॥

కొంకులేని చెలిమిగాని పొందులేల మనసులోన
శంకలేక కదియలేని చనవులేఁటికే
కొంకుగొనరు లేని మంచికూటమలర నిట్లఁగూడి
వేంకటాద్రివిభుఁడు లేని వేడుకేఁటికే ॥ ఊరు ॥ 55

10-వ రేకు. సామంతం

ఒద్దేల మొక్కేవో వుద్దవుఁడా తన—
ఉద్దండాలె చెల్లె మద్దవుఁడా ॥ పల్లవి ॥

ఊరూర వలపులుద్దవుఁడా నే—
మోరుతుమా యిఁక నుద్దవుఁడా
ఊరడించ వచ్చేవు వుద్దవుఁడా తన—
వూరట చెలుములుద్దవుఁడా ॥ ఒద్దే ॥

కాలు దాఁకి మొక్కేవయ్యా గబ్బివనేవు[1] గనక
    యేల దగ్గర విచ్చేసేవిట్టె నన్ను
వాలుఁగన్నుల రెప్పలు వంచి వంచి మొక్కేవు
    చాలదటే నన్ను విట్టె చంపనెత్తుకొంటివి ॥ఏలే॥

తమ్మరసము వడిఁ[2] తలవయ్యా నీ మీఁద
    యెమ్మెలకడ్డము[3] వచ్చేవు యేఁటికే[4] నీవు
వమ్మదొలి[5] మాటలనె (?) (నే*) వాఁడివములనె నన్ను
    కుమ్మచుఁ బ్రాణమువిట్టె కొనదొరకొంటివి ॥ఏలే॥

గుబ్బలచెమట దాఁకిఁ[6] గోపగించేవు గనక
    అబ్బురంపుఁ దిరువేంకటాద్రీశుఁడా[7]
జొబ్బిలు నా చెమటల బోనల వించక యట్టె[8]
    బొబ్బలుగా నామేనెల్లాఁ బొక్కించ దొరకొంటివి ॥ఏలే॥ 119

22—వ రేకు. పళపంజరం

ఏమిటికిఁ జింత యిదె నీకు
    ప్రేమపుఁ బెండ్లి బెరసెఁగా నీకు ॥పల్లవి॥

కలికి నీ చూపుల కలువదండలు దెచ్చి
    తలఁకకాతవిమెడఁ దగులవేసి
మొలక నగవుల నీ ముత్యపుసేసలు చల్లి
    తొలఁగని పెండ్లి దొరకెఁగా నీకు ॥ఏమి॥

చనవుఁ గూరిముల కొనరులను గరమిడి
    ఘనమైన కాఁకలఁ గాలుదొక్కి
పనివడి వెన్నెల పాలకూడు గుడిచి
    తనివోవి పెండ్లి దగిలెఁగా నీకు ॥ఏమి॥

1. వి. రే. ౧౩. గబ్బివనేవు. 2. వడిసీఁదల 3. కడ్డాలు. 4. వచ్చేవేఁటికి. 5. దొవి.
6. దాఁకికో. 7. టాద్రీశుడా. 8. జొబ్బిలిన నీ చెమటల బోనల వించక కదే.
* విరర్థమునకైన తాలిమాటలనెడి పదమైన మొవలతో ?

కోమలి కొప్పునఁ జెరివిన క్రొవ్విరులాత్మజు శరములు
వేమరుఁ బొదిగొని నాఁటిన విధమున నొప్పెడిని
కామిని పూసిన కస్తురి కంతుని బాణారుణిపై
యీపైఁ బైపైఁ జేరిన యిటువలె నొప్పెడిని ॥కట॥

అతివకు భూషణజాలంబంతయు మరునస్త్రములకు
జతనంబగు మైమరువై సరిఁ జెలువొందెడిని
సతి గట్టిన వెలిపట్టము చంపెడు మదనుని బారికి
సితకరుఁ దద్దము చొచ్చిన చెలువము దోఁచెడిని ॥కట॥

బలుపగు చెలిచనుగుబ్బలపై వేంకటపతి నించిన-
లలితపురేఖల చిత్తరిలాగులు దోఁపుచును
వలరాయని చి(చీ*)రునమ్ములు (?) వడిఁదాకిన గంట్లవలెఁ
బొలుపుగఁ జూచినవారల బొమ్మరవరపెడిని. ॥కట॥ 122

ఆహిరి

అన్నిజాతుల దానె యైవున్నది[1]
కన్నులకలికి మాయగరచెనో యనఁగ ॥పల్లవి॥

కన్నె శంకిణిజాతి గాఁబోలు పేఁపునను
సన్నపు మదనాంకములు జడి[3] గొన్నవి
వన్నెలుగ వలరాజు వలపు తలకెక్కించ
పన్నినటువంటి సోపానములో[4] యనఁగా ॥అన్ని॥

తెలుప దలపోయ చిత్తిణిజాతి గాఁబోలు
నెఱులు విచ్చుచు వీధి నిలుచున్నది
నెఱతనము[5] మరుఁడు తను[6] నిండనేసిన యంప-
గరులిన్ని యనుచు లెక్కలు పెట్టుగతిని ॥అన్ని॥

1. వి శే. ఉం. వరా?. 2. యీకన్నుల. 3. నాంకురములజడ. 4. పానంబు అనఁగ. 5. నను. 6. తలనిండ.

పొలసి యీ ప్రాణమిట్టే పోయినఁ బోయఁ గాక
తలవంపు నేసే యీ తను వేఁటికే[1]
కలసియుఁ గలయని కఠి (న*) చిత్తుని వీని
సొలసి కమ్మరఁ జూచీ నా మనసు ॥చెల్ల॥

మరుతాపమున మేను మాఁడిన మాఁడెఁగాక
పరులబారికిఁ జిక్కి బ్రదుకేఁటికే
విరహాన నొకతెపై వేదనఁ బొరలు వీని-
కరుణలే కోరీని కష్టపు నామనసు ॥చెల్ల॥

సడిఁబెట్టి వయసిట్టే చంపినఁ జంపెఁగాక
వడిఁబెట్టి వేఁచే నావయసేఁటికే
కడు జాణఁడైన వేంకటగిరీంద్రుఁడు వాని-
వాడలు సోఁకిన విట్టే వుబ్బెడి నామనసు ॥చెల్ల॥ 183

కాంభోది

ఇదె మొగంబిదె యద్దమిఁకనేఁటికే మిగులఁ
బదరేవు చెలివద్ద[2] బవళించి నీవు ॥పల్లవి॥

పెట్టినది నాయకుని బిరుదు పెనుఁబెండెంబు
కట్టినది యతనిమెడ కంటమాల
యెట్టు బొంకెదవె చెలి యిందాఁక బంగారు-
పట్టెమంచముమీఁదఁ బవళించి నీవు ॥ఇదె॥

పుక్కిటిది నాయకుని పొందైన తమ్ములము
చెక్కిటిది పతినొసలి చిన్నిచెమట
యిక్కువెరిఁగియు బొంకవిఁకనేలె చెలి యతని-
పక్కనే యిందాఁకఁ బవళించి నీవు ॥ఇదె॥

1. వి. రే. ౪౦. తగునేఁటికే. 2. పా. రే. పతివద్ద

పొలఁతి[1] సిగ్గులపోదు వొడిచి చిత్తపుటడవి
తొలుచూపుఁబదనుననె దున్నఁగాను
తలపోఁత విత్తఁగా తను చెమటవావలనె
బలుపైన[2] తమకమను బంగారు పండె ॥ కొలిచి ॥

ఇచ్చకపుఁ జిరునగవులింటిలోపలి తోఁట
మచ్చఁజేఁకల్లె పలుమరుఁ దవ్వఁగా
ఎచ్చుకుందుల నొలపులేతపుజలము వారి
నచ్చఁగాఁకల పైఁడినక్కులే పండె ॥ కొలిచి ॥

తగిలి వేంకటవిభువి తనివోని కౌఁగిటను
జగడంపుఁ గూర్మి సరసము చల్లఁగా
నిగనిగని పలుకుఁదేనియలు వేమఱుఁ బారి
నిగుడు విరహాగ్నిమాణికములే పండె. ॥ కొలిచి ॥ 192

64-వ రేకు. శంకరాభరణం

నాకుఁ జెప్పరె వలపు వలుపో తెలుపో
నూకి పోవఁగరాదు నుయ్యో కొంచో ॥ పల్లవి ॥

పొలఁతి మరునికి వెరవ పులియో యెలువో
పులకుఁదుమ్మిదమోఁత పురుమో మెరుమో
తిలకింపఁ జందనము తేలో పామో
యెలమిఁ గోవిలకూఁత *యేదో పోదో (?) ॥ నాకు ॥

పొదలిన చలిగాలి పొగయో వగయో
వదలిన కన్నీరు వాఁగో వంతో
పుదరమునఁ బన్నీరు పుడుకో మిడుకో
యెదుటఁ దలపంచుకొను చెగ్గో సిగ్గో ॥ నాకు ॥

---

1. వి. రే. తా-ఱ. పొలితి. 2. బలుపైన. *యేదోపోదో అని రేకు.

* కట్టఁగడ చందనపుగాలికి మీరిన నీ-
నిట్టూరుపులేకావా నిగ్గుదేరిని
యిట్టె యిపె[1] తిరువేంకటేశుఁగూడఁబట్టి నీకు
చుట్టపుఁబగలే మంచిచుట్టములైనవి ॥ కూరిమి ॥ 199

## సామంతం

కడు నీకు మోహించుఁగాని చక్కనినిభు-
నెడసి నిమిషమైన నెట్లోరిచేవే ॥ పల్లవి ॥

పసిఁడిమంచముమీఁదఁ బవళించి యతనితో
సరసులాడెడియట్టు గాదువో నేఁడు
విసిగించెఁ గదవె యీ విరహానలము విన్న-
నిసుమంత దశవైన నెట్లోరిచేవే ॥ కడు ॥

అడుగులొత్తుచు నీయడుగులు[1] పతనిపై
కడఁగి వొత్తినయట్లు గాదువో నేఁడు
బడలించెఁ గదవె యీ పరితాపమున విన్న-
నెడయెడ యలుకలనెట్లోరిచేవే ॥ కడు ॥

ఒరపైన యతనిపై వొరగి యాతనిమతిఁ
గరఁగించునటువలెఁ గాదువో నేఁడు
వెరవక కలసితి వేంకటపతితోడ-
నెఱఁగెఱుంగని చేఁతలెట్లోరిచేవే ॥ కడు ॥ 200

## శ్రీరాగం

పతితలఁ గరఁగించు వన్నెకాఁడవు యిట్టె
తనివి దీరచేమిటఁ దగునయ్య విట్ఠల ॥ పల్లవి ॥

---

1. యిదె. 2. వి. కే. [illegible] యడుగుల, * అందరమున్ను విచార్యము

పైపైనె యేరమణిగుబ్బలకో యిచ్చితివి నీ—
వైపైన కరముల వాఁడిగోళ్ళు
దూపిలిన రతితోఁ దోయఁ (మొ ?) దు చేతులతోడ
యేపునసున్నాఁడవిపుదేమయ్య విట్ఠల ॥ వనిత ॥

పొందైన యేలలన చూపులకో యిచ్చితివి నీ—
విందైన మురిపెపు (నీ) వేయిగన్నులు
అందపు రెండుగన్నులరవిరి నీమోమున[1]
చెందమ్మిరేకులఁ బోలఁ జెల్లినయ్య విట్ఠల ॥ వనిత ॥

కింకల నేసతికో చిక్కేమ నీ చిత్తమెల్లను
అంకెల నన్ను నేలితివబ్బురంబుగా
పంకంపుఁ గస్తూరిమేన పండరంగిపతివైన—
వేంకటనగముమీఁది పెదమాయ విట్ఠలా ॥ వనిత ॥ 201

ముఖారి - ఏకతాళి[2]

కలసి కాఁకలఁబెట్ట కమునన్నలనె తిట్ట
చలపట్ట నీకుఁ జెల్లే జాణఁడే యతఁడు ॥ పల్లవి ॥

పగటుగుబ్బలురాయ పసిఁడి మట్టెలు మ్రోయ
నగవువెన్నెల గాయ నడచేవు
వగ నిన్ను భ్రమయించ వలపువారిధి ముంచ
జగడాలు వచరించ చతురుఁడే యతఁడు ॥ కలసి ॥

చూపులనె పగచాట సొబగులఁ గనుగీఁటఁ
దీపు పైపైమీఁటఁ[3] దిరిగేవు
కోవగింతలనేఁప కూరిములు పైఁజాఁప
రాపులు పెరరేఁప రసికుఁడే యతఁడు ॥ కలసి ॥

---

1. వి. రే. తా. గన్నుల అరవిరి; సా. రే. గన్నులనరవిరి నీమోము. 2. సా.రే. యకతాళి. 3. ఇది వి.రే. లోని పాఠము; సా.రే. దీపుల పైపైమీఁద.

పాలవెల్లి కొండమీఁదఁ బల్లెగట్టినవాఁడు
పాలలోని పాపఁడన్న ప్రాణమైనవాఁడు
పాలఁబుట్టినట్టికూడు పంచిపెట్టినవాఁడు
పాలనేయి ముచ్చిలించి బదికినవాఁడు ॥ ఎంత ॥

అలవోతువానితోడ వంటినమేనివాఁడు
అలఁగాపరులతోడ నాడినవాఁడు
అలజాలమైన పీటవలరఁ దేలినవాఁడు
అలవోతు కొండమీఁద వసమైనవాఁడు ॥ ఎంత ॥

పాఁపరేని మేను దన పానుపు చేసినవాఁడు
మోఁపరయి సకలము మోచినవాఁడు
కోపము శాంతములేని కొండలకోనేటివాఁడు
పాపముఁ బుణ్యము లేక బదికినవాఁడు. ॥ ఎంత ॥ 216

68-వ రేకు. శంకరాభరణం[1]

వేఁటకాఁడవంటా నా[2] వెంటఁ బాయవు వోరి
చీటకపు చెంచెత నాచేతిలాగెరఁగవా ॥ పల్లవి ॥

పొదలో నేనేసిన పులి నీవేసితివని[3]
పెదపెద్ద యెలుగుఁల బెదరించేవు
కుదురుగుబ్బలి విన్నుఁ గుమ్మరుదునో వుండేవో మేను[4]
చిదియఁగా మోటిచెంచెత పన్నెఅఁగవా ॥ వేఁట ॥

చేరువ నామోఁటునఁ జేరిన నామెకముల[5]
నేరుపరివంటా నీవునేసేవు[6]
తీరలుగా కొమ్ము గోరఁ జింతునో వూరకుండేవో
పేరుకల చెంచెత నావిరుదులెరఁగవా ॥ వేఁట ॥

1. వి.రే. ౨౦. వరాళి. 2. వంటా వెంట. 3. పా.రే. పొదలోన నుండేటి పులిని వేఁటివంటా. 4. వి.రే. దేవో చిదియ. 5. పా.రే. చేరి నామోఁటునఁ జేరిన మెకముల. 6. వి.రే. నీవయే సేవు.

చొల్లెపు చట్టలతోడ[1] చూపులకు నద్దాలు
చెల్లువంటా వచ్చి చెట్టవట్టేవు
వొల్లననఁగా[2] గూడేవు వుద్దండపు వేంకటేశ
జల్లివింటి చెంచెత నాచలములెరఁగవా ॥ వేఁట ॥ 217

## భైరవి

* ఏమీననకురే యెప్పుడు మీరు
గామిడియై కాలినన్నఁ గదలీని బిడ్డఁడు ॥ పల్లవి ॥

పొలసీననకురే పొదిగి యిందరుఁగూఁడి
పులికి తలదీనుకవున్న బాలుని
పలుకఁడనకురే బలుమోరతోపుఁ గోపి
తలఁకి సిబ్బితిగాని త (నీఁదః) లరమ్మ బిడ్డఁడు ॥ ఏమీ ॥

అడిగిననకురే ఆపదీరదనకురే
కడఁగి చలమరియై గాసిఁబెట్టీని
జడలున్న ననకురే జననుతుఁడీశువు
కడు దూరి గిరులకు గమనించి బిడ్డఁడు ॥ ఏమీ ॥

బిత్తలున్నాఁడనకురే పృథివిలోఁ బిన్నవాఁడు
మత్తులై వున్నవారి మడియించీని
చిత్తిణివాఁడనకురే శ్రీ వేంకటేశుఁడు
యెత్తుక యీరేడులోకాలేలీని బిడ్డఁడు ॥ ఏమీ ॥ 218

## సామంతం

అరుగడుగుకు నీ వాడఁగాను మా–
బదలికంతయుఁ దోయ పండరంగిరాయ ॥ పల్లవి ॥

---

1. చూపులతోడ. 2. వొల్లనన్నఁగా. *దశావతార సమన్వయముగలదు.

కలవిద్య బాఁపనిచేఁ గలచె నేరుపులెల్ల
గలితుబాఁపవిఁ గనెఁ గొడుకుఁగాను
తలితోడ నందెపొద్దు దప్పనీక జలధిలోఁ
బలుపుగాఁ బండిన నాబాఁపనయ్య పీఁడివో ॥ పేగు ॥

పచ్చియిట్టి తోలుచొచ్చి బడలి చొరవిచోటు
చొచ్చి తెచ్చె వేదాలు చూడరమ్మా
మచ్చిక వేంకటగిరి మరిగి నాకౌఁగిట
పచ్చవిదోవతి నాబాపనయ్య పీఁడివో. ॥ పేగు ॥ 254

సామంతం

ఏకాలమేది దనకెట్ల సుఖమైయుండు—
నాకాలవళతఁ దానట్లుండవలసె ॥ పల్లవి ॥

బలువియోగాగ్ని దలఁపంగ నెట్టిదోకాని
చలిగాలి యెండమచు జాలిఁ బడవలసె
వలరాజుకోపమెటువంటిదో పడఁతులకు
తలిరాకు చేఁదమచుఁ దలపోయవలసె ॥ ఏకా ॥

భావంబు తలపోఁత బలిమెట్టిదోకాని
నోవి దోఁపవిచోట నొచ్చెననవలసె
ఈ విరహపరితాపమిఁకనెట్టిదో కాని
కోవిలల కూఁతలకుఁ గోపించవలసె ॥ ఏకా ॥

తిరువేంకటేశుకృప తియ్యమెట్టిదొ కావి
చిరునవ్వు మోవిపైఁ జెరలాడవలసె
సురతసౌభాగ్యముల సొంపులెట్టివొ కావి
మురిపెంపుఁ గనుచూపు ముయ్యఁగావలసె ॥ ఏకా ॥ 255

వేంకటనగమువాఁడు వెన్నెలమొగమువాఁడు
కింకల నీ చేఁతలకుఁ గిందుపడీనా[1]
పంకజవదన నీకుఁ బాయలేక చెనకిన
కుంకుమగుబ్బల చెనకులకోపఁడా. ॥ విగ్గ ॥ 264

76-వ రేకు. దేశాక్షి

అవ్వలిమాటలే హితవవుఁగాక
రవ్వలై నీకింక నిందు రాఁదీరునా ॥ పల్లవి ॥

మందలించి మధురలో మగువల మాటలే
విందుగాక చెవులకు విందులుగాను
మందల మగువల మా మాటలు చెవులకు గో-
విందుఁడా మాసుద్దులిఁక వినఁదీరునా ॥ అవ్వ ॥

వాసనగాఁ బువ్వులింటివారితోడి పొందులే
వేసి నీవు మమ్ము నీవు చెనకే వింత
దోసాలు గావుగద మాతోడి పొందులివి శ్రీని-
వాసుఁడా మాచేఁతలను వడదీరునా ॥ అవ్వ ॥

మాయలు మందులుసేసే మానినుల పొందులే
రేయుఁబగలును నీకు రేసులుగాక
పాయక కూడితి మన్ను బాపురే వేంకటగిరి-
రాయఁడా మాకౌఁగిటి రట్టుకోపుదా. ॥ అవ్వ ॥ 265

శంకరాభరణం

ఇంతి భువనమోహినియైన ఫలము
కాంతునిఁ దలఁచి వగలఁ జిక్కినివుడు ॥ పల్లవి ॥

---

1. అంకెల విమఁగూడుట అరుదా నేఁడు (పా. రే. లో ఈ పాఠమే కాఁబోలు మొదట వ్రాసి గీచివేసి పై పాఠము చెక్కినట్లున్నది).

(మెలుఁక నీయూర్పుదెమ్మెర దలఁచి యాతనికి
మలయానిలము చూచి మరపాము మేను)[1]

కోమలిరో నీయిట్లకూటములు దలఁచి వో
ప్రేమమితరములపైఁ బెట్టఁదతఁడు
దీమసపు వేంకటాధిపుఁడుగన యాతనికి
సామాన్యసరసతలు సరకుగావరయ ॥ వదఁతి ॥ 320

ముఖారి

ఏలే[2] పదుసా యేదేవి గుదుసా
చాలునేఁపకువే జవ్వనంపు గదుసా ॥ పల్లవి ॥

ఒద్దేలే కసరు వలవని కిసరు
పొద్దువొద్దులకుఁ జూపుల యసరు
పెద్దైన వలపుల పిసరు లో న-
న్నద్దేవు నేనై తివసురుసురు. ॥ ఏలే ॥

వచ్చేనేవనవే నా వలపు చేకొనవే
మచ్చుచల్లక నామాట వినవే
ఇచ్చేననవే[3] నీహృదయమింతటనైన
రిచ్చవడిన నా కూరిమి గనుఁగొనవే ॥ ఏలే ॥

రావే సంగడికి రతుల యంగడికి
శ్రీ వేంకటేశుఁడ[4] నా చెంగటికిని
నీవే కౌఁగిటికి విధులలోఁగిటికి
మోవీవే వెరవక మోహపుటాఁకటికి. ॥ ఏలే ॥ 321

1. వి-రే. గా. లోనిది ఈ చరణపు ఉత్తరార్ధపాఠమిది. 2. వి-రే. గ౨. ౫గా. యాలేలే. 3. వి-రే. ౫గా. ఇచ్చేనేవనవే. 4. వి-రే. గ౨. ౫గా. వేంకటపతినా.

### ఆహిరి

అలికి సంపెఁగతావికఱఁగి[1] నట్టు
తొలఁగీ మదుట జారి తుమ్మెదల పిల్లలు ॥ పల్లవి ॥

వెలఁదియారను[2] పాము వెంటఁబెట్టుకొని రాఁగా
తలఁకి చంద్రుఁడు వోయి దాఁగినట్టు
పలువన్నె మెఱుఁగుల పయ్యదలోనె దాఁగె
చలివేఁడి మెఱుఁగుల చందమామపిల్లలు ॥ అలికి ॥

కోవిలపలుకుదాడి కోపగించి వెంటరాఁగా
తావుల చిగురువోయి[3] దాఁగినట్టు
మోవి సూదివాటులై[4] మొనసి కావవచ్చీని
మావుల చిగురులోని మాణికాలపిల్లలు ॥ అలికి ॥

భారమైన విరహతాపపు సూరియుండు[5] రాఁగా
తారితారి చకోరాలు దాఁగినట్టు
కూరిమి వేంకటపతిఁ గూడిన తమకమున
గోరగించీనిదివో చకోరముల పిల్లలు. ॥ అలికి ॥ 331

87-వ రేకు. ముఖారి

చాలుఁ జాలు నీ జాజర నన్ను
జాలిఁ బరచె[6] నీ జాజర ॥ పల్లవి ॥

వలపు వేదనల వాడేను యీ—
తలనొప్పులచేఁ దలఁకేను
పులకలమేనితోఁ బొరలేను కదుఁ—
జలిగొని చల్లకు జాజర ॥ చాలు ॥

1. ౯-రే. ౧౧౪. తావి అఱఁగి. 2. ౫-వెం. యూరవి పాము. 3. దుదోయి 4. ౨-రే. వాట్లమై. 5. సూర్యుఁడు. 6. ౬-రే. ౨౩. బరచె.

సామంతం

ఎవ్వరికిఁ జెల్లునమ్మ యింతేసి పనులు
నొవ్వని నొప్పులతోడ నోగిలీఁ జెలియ ॥ పల్లవి ॥

వీఁగెడి తురుముతోడ వేఁకపు సొమ్ములతోడ
కాఁగిన దేహముమీఁది కస్తూరితోడ
ఆఁగిన యాసలతోడ నతిరాజసముతోడ
వేఁగెడిఁ బ్రాణేశుఁబాసి విరహానఁ జెలియ ॥ ఎవ్వరి ॥

విప్పని రెప్పలతోడ వేఁడిచెమటల[1] తోడ
పుప్పొడి దాఁకినమేని పొక్కులతోడ
కప్పక కప్పిన మంచి కలికిపయ్యెదతోడ
కప్పురపుటూర్పులఁ గరఁగీఁ జెలియ ॥ ఎవ్వరి ॥

తావపువింతలతోడ పచ్చిసింగారముతోడ
* అవులు వారెకిమేని అలపులతోడ[2]
శ్రీ వేంకటేశ్వరుఁగూడి సిగ్గులగర్వముతోడ
ఆవలిమోమై మాఁటలాడీఁ జెలియ. ॥ ఎవ్వరి ॥ 337

88-వ రేకు. కాఁబోది-ఏకతాళి

బారపుటూర్పులతోఁ బవళించీని వీఁడె
భూరిమిసతులు మేలుకొలుపరమ్మా ॥ పల్లవి ॥

వేగివంతకువితఁడు వెఁదులతోడి రతి
భోగించి వచ్చి నిద్రవోయీని
బోగకనురెప్పలు మూసుక యిప్పుడెంతేసి—
జాగరపుఁ బతితోడ చరచరమ్మా ॥ బార ॥

1. చెమటతోడ. 2. అలపుతోడ. * * 'అవి' శబ్దబహువచనమా?

కిందు మీఁదై వచ్చుఁ గినుకలును దాలిములు
ముందు వెనకగుఁ జెలియ మోదఖేదములు
పొందికలు పాయుటలు పొలఁతి[1] సౌభాగ్యములు
ఇందరికి సరిగాఁగ నెదురెదురనుందు ॥ అటు ॥

మరచినను తలఁచినను మనసు తనపైనుండు-
టెరుఁగునది తిరువేంకటేశ్వరుండు
తెరవవిదె కరుణించె దేవుఁడే[2] నాయకుఁడు
తరితీపు సేయుఁ[3] గాని తలఁపులోనుండు. ॥ అటు ॥ 344

అహిరి

అప్పుడైన నీయరే యమ్మలాలా నేఁ-
డప్పుఁడా[4]ర గించినదె యమ్మలాలా ॥ పల్లవి ॥

వాడుదేరి వదనము వడదాఁక[5] నిందాఁక-
నాడివచ్చెఁ[6] జూడరే యమ్మలాల
పీడకేఁగనెరఁగఁడు పిక్కుపు బాలునివలె
ఆడనీడ[7] దిరిగాడీనమ్మలాల ॥ అప్ప ॥

వెద్దు వెట్టినాటలకు నిచ్చేనేవని నన్ను-
నద్దములాడకురే యమ్మలాల
దొడ్డివారియిండ్లెల్లాఁ దూరి తూరి పారాడీ-
నద్దములు నిడుపులు నమ్మలాల ॥ అప్ప ॥

వేఁకువజామునవుండి వెయిమారులారగించు
నాఁకటికోఁపలేఁడమ్మలాల
తేఁకువ వేంకటగిరిదేవుఁడైన బాలుఁడిదె
ఆఁకలాడువట్టి తీసీనమ్మలాలా. ॥ అప్ప ॥ 345

---

1. పొలఁతి. 2. దేవుఁడి. 3. సా–తే. సేను. 4. వి–తే. గాగ. డప్పుడా. 5. దాఁకె. 6. వచ్చెఁ. 7. పిడాఁదారాడీ.

ముఖారి

మాఁటలు[1] నేరుతువుగా[2] మాయమ్మా
యేఁటికి నాతవి[3] నీవే యేలవమ్మా ॥ పల్లవి ॥

[4] చేయరాని విన్నపాలు సేసిసేసి విభునింత
మాయఁ బెట్టితివి[5] గా మాయమ్మా
రాయడించి[6] యిఁకను నారాజ్యమెల్ల నీవే
సేయవమ్మా నేనేమి[7] సేసేనమ్మా ॥ మాఁట ॥

ఎందును నీకతఁడు నోరెత్తకుండ మంత్రాలు
మందులు నేరుతువుగా[8] మాయమ్మా
చెందరాని సుఖమెల్లఁ జెలఁగి యాతఁడు నీవే
చెందవమ్మా నాకేల చిన్నదానికమ్మా ॥ మాఁట ॥

వన్నెల వేంకటపతి వలఁబెట్టి[9] యతవిచే
మన్ననఁ బొందితిగా మాయమ్మా
నన్నుఁజూచుఖిఁతను నీ వనిచిన[10] యతవి నే
సన్నలఁ జిక్కించుకొంటిఁ జాలదా నాకమ్మా. ॥ మాఁట ॥ 359

అమరసింధు

తలఁచిన దేహము నిలువదు తావనఁ దలఁచునో తలఁచఁడో
వలనుగఁ జెలిమాటలు విని వచ్చీనో రాఁడో ॥ పల్లవి ॥

1. వి–రే. ౧౦౯. ౧౧౩. వ్యాఖ్యలార్థ- 2. నేరుతుగా, 3. ౧౦౯. వింతరి నీవే. 4 ౧౦౯. లో ఇది రెండవచరణము. 5. ౧౦౯ ౧౨౩, ౧౧౯. బెట్టితిగా 6. ౧౦౯. ౧౧౩. రాయితించి. 7. ౧౦౯. నాకేమి. 8. వి.రే. మాఁదిటను-నేరుతుగా. 9. ౧౦౯. వలపించి. 10. [illegible]

చెలువంపుటుంగరాల చెయి పీచీవిదివో
వలపుల గొల్లెత వాడలను
కలికియై తిరువేంకటవిభుకాఁగిట
అలసిన నటవల నల్లంతనేఁగుచును. ॥ మొ ॥ 372

శంకరాభరణం

మొఱ్ఱో నేవనఁగానే మొక్కేవుగాని
వెఱ్ఱినేను వెఱ్ఱినేను వెఱ్ఱినేను సుమీ ॥ పల్లవి ॥

సద్దలాడఁగానే కడు జారినపయ్యద చూచి
యెద్ద నన్ను జాణఁజేసేవేఁటికో కాని
వద్దివారే వలపుల వన్నెవెట్టనేర నే
గొడ్డేరే గొడ్డేరే గొడ్డేరే సుమీ ॥ మొఱ్ఱో ॥

ఒల్లవనఁగానే వన్నునద్దండపుఁ దుటారాల
చల్లలమ్మఁగానే పగ చాటేవు గాని
కల్లలాడనేర నీతో కపటాలు నేర నే
గొల్లదాన గొల్లదాన గొల్లదానఁ జుమీ ॥ మొఱ్ఱో ॥

వేంకటేశుఁడ నేనంటా వేసాలఁ బొయ్యేనంటా
అంకులచేతులుచూచి యంటితి గాని.[1]
కంకిగా గుబ్బలమీఁద గాజునఁ దీసేవు నే
వుంకువాల్ల మంకువాల్ల నుంకువాల్లఁ జుమీ. ॥ మొఱ్ఱో ॥ 373

84-వ రేకు. కేదారగౌళ

దశవిధాచరణం తన్నభవతి
దశవిధావస్థార్థం తే తత్ర ॥ పల్లవి ॥

1. వి-రే. ౧౧౨. యంటితిఁగాని.

ముఖారి[1]

ఎంత సేయఁగలేరవింతి గోపించినను
    కంతుని గెలిపించెను ఘనుఁడైన విభుని ॥ పల్లవి ॥

సతివింత తాపాన చందురుఁడేఁచఁగఁ దో
    ప్రతిచందురుండాయ పడఁతిమోము
    అతివఁ గోవిలకూఁతలలయించఁగాఁ దో
    తతిఁ గోవిలలకూఁత తానాయఁ బలుకు ॥ ఎంత ॥

మలయానిలుఁడు దన్ను మలసి యేఁచఁగఁ దో
    చెలిపూర్పు చిరుగాలిఁ జిత్రించెను
    తలపోఁతచింత చిత్తము సేయఁగాఁ దో
    కలికిచిత్తము పతికదకంచెనిపుడు ॥ ఎంత ॥

తిరుగఁ జంద్రుఁడు తన్ను తిలకించగాఁ దో
    ధరియించెఁ గుచముల తావతని
    తిరువేంకటగిరిదేవునికౌఁగిటి-
    పిరులఁదో యిన్నిటాఁ జెలువాయె నిపుడు. ॥ ఎంత ॥ 875

ఆహిరి

నిన్నుఁ గూడిన విభుని నిలువెల్ల సొంపాయ
    నిన్నియును నొనగూడె నింతలోపలనె ॥ పల్లవి ॥

సొలపు నీ కడగంటిచూపు హృదయము గాఁడి
    లలితుఁడు శ్రీవత్సలాంఛనుండాయ
    వెలఁది నినుఁ బెడఁబాసి విరహంపుమెయికాఁక-
    వలన నీతఁడు నీలవర్ణుఁడైనాఁడు ॥ నిన్ను ॥

---

1. వి–శే. ఆ. అహిరి.

95-వ రేకు. మాళవిగౌళ[1]

సీతక పడుసు దోసిటి పాల మగఁడు
కాతి[2] పడిన నగవడునటె వీఁడు ॥పల్లవి॥

మూ (ఁ?) డు గాళ్ళపెద్ద మునలి నవులఁగొన్న
పాఁడిమేకల పాల *పాళము
వేఁడి జట్టివతల్లి వేఁకటియై కన్న—
వాఁడు వీఁడు శిన్న[3] వాఁడటె వీఁడు ॥సీత॥

కొండలంత పను[4] గుబ్బలరాకాశి
మిండెత గవిశి పై మింగ రాఁగా
గుండె వగులనొక్క కోలనె నరఁగవ[5]
నెండివేసినట్టి సిసు[6] వటె వీఁడు ॥సీత॥

పుదుకు నుదుటివాఁడు పుదుటున దా (ఁ) సిన—
బెడిదపు మోతల[7] పెనువిల్లు
తొడికి విరిశివేశి దోమటి * నునుఁబాల—
కడుపుల తొలి[8] పెండ్లికొడుకటె వీఁడు ॥సీత॥

మారుదల్లి నేతిమాటలఁ బదలేక
వూరు విడిశి యడవులకేఁగి
నేరవచ్చిన యింతి సెవులు ముక్కుఁగోశి
పేరువారిన పెద్దవిరుదటె వీఁడు ॥సీత॥

పొగదాగు తపసుల పుల్లవెలుగు మంట—
లగదు శేయఁగ ముగురసురల
నగము సాయ నంపి నడిఁబెట్టి విడిశిన—
బగిడికాఁడు సిన్నపడుసటె వీఁడు ॥సీత॥

1. వి-రే. ఆ. పరా?. 2. దాఁటి. 3. పిన్న. 4. చన్ను. 5. పరుగవ 6. రెండి వేసినట్టి శిసు. 7. పుదుకు నుదుటివంటి పుదుకు మిడుకువాని-బెడిదపు రవముల 8 లతగు. * పాళము=పాయసమా? * నునుబాల కుడుపుల

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఇన్ని చేఁతలును | భూపాళం | 282 |
| ఇన్నియుఁ జేసితి | ఆహిరి | 286 |
| ఇన్నిరాసులయుని | శుద్ధరామక్రియ | 143 |
| ఇప్పుడెట్లున్నదో | శ్రీరాగం | 379 |
| ఉండఁబోసీ నడవి | కాంబోది | 173 |
| ఉండవద్దా యిటు | శ్రీరాగం | 279 |
| ఉగ్గు వెట్టరే నిబిడ్డ | భైరవి | 97 |
| ఉయ్యాల మంచము | కాంబోది | 172 |
| ఉయ్యాలాబాలు [illegible] | శంకరాభరణం | 246 |
| ఉవిద తనులత | ఆహిరి | 348 |
| ఊరకుంటే నన్ను | శ్రీరాగం | 243 |
| ఊరులేని పొలి [illegible] | సౌరాష్ట్రం | 55 |
| ఎండలు రేయెండలు | ముఖారి | 216 |
| ఎంతటివాఁడవు | దేవగాంధారి | 280 |
| ఎంత నేరఁడీ | ముఖారి | 240 |
| ఎంతపనియిది | ఆహిరి | 203 |
| ఎంత మన్నించి | ఆహిరి | 380 |
| ఎంతవడిదాఁక | ఆహిరి | 181 |
| ఎంతసేయఁగనే | ముఖారి | 375 |
| ఎందరిఁ జెనకే | శుద్ధదేశి | 59 |
| ఎందరికి మోహించి | నారణిదేశాక్షి | 190 |
| ఎందరి దూరుద | మలహరి | 139 |
| ఎందరువలె నీ | భూపాళం | 277 |
| ఎందాఁకా జాగిది | ఆహిరి | 263 |
| ఎక్కడ నున్నదో | ముఖారి | 28 |
| ఎక్కడికి నెక్కడ | సామంతం | 33 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| చాఁచిన చల | మాళవిగౌళ | 335 |
| చాలదా యూచన | శుద్ధవసంతం | 67 |
| చాలుఁ జాలు నీ | ముఖారి | 332 |
| చాలుఁజాలు నీతో | రామక్రియ | 364 |
| చాలుఁజాలును భోగ | సాళంగనాట | 45 |
| చింతల చిగురులె | పాడి | 170 |
| చింతా పరంపరలు | సామంతం | 131 |
| చిత్తము నిజమైన | నాట | 140 |
| చిన్ననాఁడు మద్దు | ముఖారి | 156 |
| చిమ్మకువే గోళ్ళంత | శ్రీరాగం | 83 |
| చూడరమ్మ యిటు | రామక్రియ | 304 |
| చూడవమ్మ | మాళవి | 226 |
| చూపులనే సొల | వరాళి | 323 |
| చెంగటనే చెలువంపు | ఆహిరి | 118 |
| చెంపల యేరు | కాంబోది | 121 |
| చెట్టవట్టేవేరా | తెలుఁగుఁగాంబోది | 86 |
| చెడ్డ చెడ్డ మనసుల | ఆహిరి | 58 |
| చెదరి తట్టు పుణుఁగు | సామంతం | 37 |
| చెప్పరాదీయింతి | ముఖారి | 259 |
| చెప్పిన హృదయ | ముఖారి | 348 |
| చెలఁగి కూరాకు | వరాళి | 194 |
| చెలికిఁ జక్కఁదన | కాంబోది | 165 |
| చెలియకు విరహ | నాదరామక్రియ | 80 |
| చెలువపు సేఁతల | సామంతం | 261 |
| చెల్లఁబో అలుగ | శ్రీరాగం | 183 |
| చెల్లు నంటా వచ్చి | శ్రీరాగం | 29 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| శిఱుత నవ్వుల | ఆహిరి | 182 |
| శోభనమే శోభ | వసంతం | 18 |
| సంగ తెఱఁగవు | ఆహిరి | 4 |
| సకలం హే సఖి | నాదరామక్రియ | 22 |
| సతి గర్వమిది | ముఖారి | 93 |
| సత్యభామ సర | పాడి | 311 |
| సన్నపు నవ్వు | ముఖారి | 63 |
| సల్లు సూపుల | శంకరాభరణం | 370 |
| సారెకు సంటకు | శంకరాభరణం | 247 |
| సారె సారె పిన్న | సామంతం | 168 |
| సామాన్యమా వలపు | శ్రీరాగం | 101 |
| సింగారరాయని | సామంతం | 146 |
| సిన్నవాఁడవని | భైరవి | 15 |
| సీతకవడుసు | మాళవిగౌళ | 378 |
| సుతుని సరకుని | పాడి | 66 |
| సువ్వి సువ్వి సువ్వని | కేదారగౌళ | 353 |
| సువ్వి సువ్వి సువ్వల | భూపాళం | 361 |
| సెల్లువంటా నేమై | ముఖారి | 285 |
| సొంపుల నీ వదన | వరాళి | 115 |